*RELEASED FROM*
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

విజయవాడ,
తేది : 21 ఏప్రిల్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** ఈరోజు వామపక్ష పార్టీలు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం.
**– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : వలస కూలీలని తక్షణం వారి స్వస్థలాలకు పంపే రవాణా ఏర్పాట్లు చేయాలని కోరుతూ...**

**ఆర్యా!**

నాలుగు రోజులనాడు కర్నూలు జిల్లా బోయ రంగడు అనే వలస కూలీ గుంటూరు జిల్లాలో మరణించాడు. ఇప్పుడు మరొక వలస కూలీ మహేశ్వరి కర్నూలు జిల్లా వాసి సత్తెనపల్లి నియోజకవర్గం కట్టువాని పాలెంలో చనిపోయింది. కొందరు శ్రీకాకుళం జిల్లా వలస కూలీలు నెల్లూరు జిల్లా నుండి కొందరు కాలి నడకన అంచెలంచెలుగా నడిచి విజయవాడకు చేరారు. ప్రస్తుతం విజయవాడ సివిఆర్ స్కూలులో సుమారు 200 మంది ఉన్నారు. ఇటువంటి క్యాంపులు విజయవాడలో 6 ఉన్నాయి. 4,500 మంది ఈ క్యాంపుల్లోనే ఉన్నారు. బయట మూడు, నాలుగు రెట్లు వలస కార్మికులు ఉన్నారు. వీరికి క్యాంపుల్లో ఉంటేనే భోజనం పెడతామని అధికారులు అంటున్నారు. వీరు ఆకలి మంటలతో అల్లాడుతున్నారు. వీరికి డ్రై రేషన్ ఇవ్వాలి

వ్యవసాయ పనులకోసం వచ్చిన వలస కూలీలు ఒక్క గుంటూరు జిల్లాలోనే 15 వేల మంది గ్రామాల్లోనే ఉండిపోయారని, వారికి కనీస ఏర్పాట్లు కూడా కష్టంగా వుందని పత్రికల్లో వార్తలు వచ్చాయి. భవన నిర్మాణ కార్మికులు, అలాగే అసంఘటితరంగ కార్మికులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కూలీలు పట్టణాల్లో ఆహార కొరతని ఎదుర్కొంటున్నారు. లేబర్ డిపార్ట్‌మెంటు, అలాగే ఇతర ప్రభుత్వ అధికారులు వలస కూలీలకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా అవి అరకొరగానే ఉన్నాయి. వలస కూలీలను తెచ్చిన యజమానులు పట్టించుకోక, రాష్ట్ర అధికారులు సరిగ్గా చేయక వీరు అష్టకష్టాలకు గురవుతున్నారు. మరణాలకు కూడా దారితీస్తుంది. వలస కూలీలు అలాగే అసంఘటితరంగ కార్మికులు సంపద సృష్టించే వారని గుర్తెరిగి వారిని అతిథులుగా కేరళ ప్రభుత్వం పరిగణించింది. వారికి ఫంక్షన్‌హాల్స్‌లో సకల సౌకర్యాలు కలిగిస్తోంది. డ్రై రేషన్ ప్రభుత్వమే ఇస్తోంది.

ఈ నేపథ్యంలో మన రాష్ట్రంలోని వలస కూలీలకు డ్రై రేషన్ ఇస్తానన్న ప్రభుత్వ వాగ్దానం అమలు జరగడం లేదు. కనుక వలస కూలీలను వారి వారి స్వస్థలాలకు పంపడానికి ప్రభుత్వం రవాణా ఏర్పాట్లు చేయడం మినహా మరో మార్గం లేదు. ఈ ఏర్పాట్లు జరిగేలోపు రేషను దాంతోపాటు కొంత డబ్బు ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాము.

అభివందనములతో...

| | | |
|---|---|---|
| Ramakrishna | | సం/– |
| **(కె.రామకృష్ణ)** | **(పెనుమల్లి మధు)** | **(వై.సాంబశివరావు)** |
| సిపిఐ | సిపిఐ(యం) | సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| సం/– | సం/– | సం/– |
| **(జాస్తి కిషోర్‌బాబు)** | **(కాటం నాగభూషణం)** | **(బి.బంగార్‌రావ్)** |
| సిపిఐ(యంఎల్) | యంసిపిఐ(యు) | సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| సం/– | | | |
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)** | **(బి.ఎస్. అమర్‌నాథ్)** | **(పి.వి.సుందరరామరాజు)** | **(జానకి రాములు)** |
| సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | యస్‌యుసిఐ(సి) | ఫార్వర్డ్‌బ్లాక్ | రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |